క్లుప్తంగా

శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని వినతి



తహసీల్దార్ రాణీ అమ్మాజీకి వినతి పత్రం అందజేస్తున్న క్రైస్తవులు

యలమంచిలి : పట్టణంలో ఉన్న క్రైస్తవులకు శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ మండల యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ రాణీ అమ్మాజీకి వినతిపత్రం అందజేశారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ యలమంచిలి పట్టణంలో ఎప్పటి నుంచో క్రైస్తవులకు ప్రత్యేకమైన శ్మశానవాటిక లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణిని కలసి సమస్య విన్నవించారు. కార్యక్రమంలో కె.పీటర్, ఎస్.మోజెస్, బి.జాషువారాయ్, ప్రభుదాస్, కృపారావు, సిహెచ్.రాజు, విజయకుమార్‌రాజు పాల్గొన్నారు.

ఘనంగా పరదేశమ్మ ఆలయ పునఃప్రతిష్ఠ



కోలాటం ప్రదర్శిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని జగ్గన్నపేటలో పరదేశమ్మ వారి ఆలయాన్ని పునఃనిర్మించారు. వేద మంత్రాల మధ్య గురువారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాటం, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరిపారు. దొడ్డి కృష్ణ, మళ్ల బుజ్జి, బి.వి.రమణ, కొల్లి అప్పారావు, బుద్ధ పారునాయుడు, భాస్కర్ రావు, పరదేశినాయుడు, వెంకటసూరి అప్పారావు, దొడ్డి అనంత పాల్గొన్నారు.

అమూల్ పాల సరఫరాదారులకు రుణాలు



రుణాల చెక్కును అందజేస్తున్న దృశ్యం

మునగపాక (అనకాపల్లి): అమూల్ పాల కేంద్రానికి పాల సరఫరా చేస్తున్న పాల ఉత్పత్తిదారులకు గురువారం స్థానిక పీఏసీఎస్ ద్వారా రుణాలు అందజేశారు. ఆరుగురు పాల ఉత్పత్తిదారులకు ఒక్కొక్కరికి రూ.30వేల చొప్పున పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జ్ కోనపల్లి రామ్మోహన్‌రావు అందజేశారు. సీఈవో ఆడారి వేణుగోపాలరావు, పి.వి మహేశ్వరరావు, అమూల్ సెంటర్ డీఏ బొడ్డేడ నూకరత్నం, టెక్కలి సంతోషిలక్ష్మి పాల్గొన్నారు.

మల్లవరంలో ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి) : అచ్యుతాపురం మండలంలోని మల్లవరం పంచాయితీలో ఆసియన్ పెయింట్స్, అంబుజా సిమెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం, ప్రపంచ మహిళా దినోత్సవం గురువారం నిర్వహించారు. సచివాలయం కన్వీనర్ పిన్నమరాజు రాజీ పర్యవేక్షణలో మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగు మాత్రల పంపిణీకి ఏర్పాట్లు

రాంబిల్లి: పలు పాఠశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని దిమిలి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు పాఠశాలల్లో విద్యార్థుల వివరాలను సేకరిస్తున్నామన్నారు. నులి పురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలని ఆయన సూచించారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

బైక్ ర్యాలీలతో హోరెత్తిస్తున్న వైఎస్సార్‌సీపీ



రాజయ్యపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వీసం తదితరులు



తీరప్రాంత గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నక్కపల్లి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వైఎస్సార్‌సీపీ నేతలు ఓటర్ల వద్దకు నేరుగా వెళ్లి ఓటు అభ్యర్థిస్తున్నారు. మండలంలోని రాజయ్యపేట, గునిపూడి, నెల్లిపూడి, అమలాపురం, మూలపర చందనాడ, ఎస్.నర్సాపురం తదితర గ్రామాల్లో ఓటర్లను కలిసి వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీసం రామకృష్ణ నేతృత్వంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బ్యాలెట్ పేపర్‌లో సీరియల్ నెంబరు 3లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి సుధాకర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఉపాధ్యాయులను కలిసి మద్దతు కోరారు. హెటెరో కంపెనీకి వెళ్లి అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను కలసి ఓటు అభ్యర్థించారు. పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి జగనన్న సర్కారు ఎంతో కృషి చేస్తోందన్నారు. తీరప్రాంత గ్రామాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించి, ఓటర్లను కలిసి ప్రచారం చేశారు. ఈ నెల 13వ తేదీన జరిగే పోలింగ్‌కు నక్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పొడగట్ల పాపారావు,వైస్ఎంపిపి వెలగా ఈశ్వరరావు,సర్పంచ్‌లు తళ్లబార్గవ్, సురేష్‌వర్మ,కాళ్లశ్రీను,పెదపూడి శంకర్రావు, ఎంపిటీసీలు గంటాతిరుపతిరావు,గొర్లగోవిందు,పార్టీసీనియర్ నాయకులు రోళ్ల శ్రీను,వెంకటరాజు, మనబాల తాతారావు, యజ్జల అప్పలరాజు,వంకాకృష్ణ,పెదకాపు తాతారావు, పైడితల్లితదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం (అనకాపల్లి): ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారుడైన సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని అచ్యుతాపురం మండలంలోని తంతడి గ్రామంలో గురువారం ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ చోడపల్లి మురళీ, దోసూరు ఎంపీటీసీ రాజాన పద్మజ అప్పారావు, దొడ్డి అప్పారావు, చెల్లుబోయిన కృష్ణ, చోడిపల్లి సత్యం, కొవిరి దేవుడు, చోడపల్లి మహేష్ పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని నునపర్తి గ్రామంలో పట్టభద్రుల ఓటర్లను వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని స్థానిక బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు గొంప నరసింహనాయుడు కోరారు. పట్టభద్రులతో మాట్లాడి కరపత్రాలు అందజేశారు.

పాయకరావుపేట : మండలంలో ముమ్మరంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నాయకులు సాగిస్తున్నారు. ఈ నెల 13న జరిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు పట్టభద్రులను కోరుతున్నారు. పట్టణంలో పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, పార్టీ జిల్లా పబ్లిక్ విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబాతో పాటు పార్టీకి చెందిన నాయకులు ఆయా గ్రామాల్లో పర్యటించి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.

ఎస్.రాయవరం : వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న ప్రచారం నిర్వహించారు. కొత్తరేవు పోలవరం గ్రామంలో గురువారం పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. బ్యాలెట్ పేపర్‌లో 3వ వరస సంఖ్యలో ఉన్న సీతంరాజు సుధాకర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తమ మద్దతులు తెలపాలన్నారు. కొరుప్రోలులో వైఎస్సార్‌సీపీ నాయకుడు కోరెడ్డి సుబ్బారావు, వెంకటాపురంలో సర్పంచ్ కొప్పిశెట్టి సత్యం, ఉప్పరాపల్లి లో ఎస్.రాయవరం కోఆపరేటివ్ బ్యాంకు చైర్‌పర్సన్ అల్లాడ నాగరాజు, సోషల్ మీడియా ప్రతినిధి అప్పలరాజు ప్రచారం నిర్వహించారు.



నునపర్తిలో ప్రచారం చేస్తున్న దృశ్యం



పాయకరావుపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



కొత్తరేవుపోలవరంలో వైస్ ఎంపీపీ అప్పన్న ప్రచారం

వైభవంగా నూకాంబిక ఆలయ ప్రారంభోత్సవం



భక్తులకు వడ్డన చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

కోటవురట్ల : కైలాసపట్నంలో నూకాంబిక అమ్మవారి ఆలయాన్ని గురువారం వైభవంగా ప్రారంభించారు. వేద పండితులు శాస్త్రోక్తంగా కార్యక్రమం నిర్వహించగా భక్తులు పూజలు చేశారు. ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు సిద్ధాబత్తుల ఉమాదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే బాబూరావు అన్నసమారాధనలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డన చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, టిలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ యల్లపు కుమారరాజా, సర్పంచ్ పెన్నాడ నూకరత్నం, ఎంపీటీసీ ఎస్.రమణ, వైఎస్సార్ సీపీ నాయకులు నాగేశ్వరరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వెంకటలక్ష్మి, పార్టీ నాయకులు సత్యనారాయణరాజు, నానాజీ, వరహాలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి



దిమిలి రోడ్డు వద్ద కేసులు నమోదు చేస్తున్న పట్టణ ఎస్ఐ పాపినాయుడు

యలమంచిలి : పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని పట్టణ ఎస్ఐ కె.పాపినాయుడు అన్నారు. గురువారం యలమంచిలి పట్టణంలో దిమిలి రోడ్డు కూడలి వద్ద మోటార్ వెహికల్ చలానాలు చెల్లించని 60 ద్విచక్ర ఇతర వాహన దారులు నుంచి సుమారు రూ.8వేలు వరకు వసూలు చేసినట్టు పేర్కొన్నారు. మోటారు వెహికల్ చలానాలు ఎప్పటికప్పుడు త్వరితగతిన చెల్లించాలని లేని పక్షంలో అపరాధ రుసుంతో పాటు అధిక మొత్తం చెల్లించాలని అన్నారు. ఎక్కువ కేసులు పెండింగ్‌లో ఉంటే వాహనాలు సీజ్ చేయబడతాయని అన్నారు. పట్టణంలో ప్రధాన రహదారికి ఇరువైపులా వాహనాలు పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలపాలని, జనావాసాల నడుమ అధిక స్పీడుతో వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, వాహన రికార్డులు సక్రమంగా కలిగి ఉండాలని సూచించారు. కాగా వేగంగా వాహనాలు నడుపుతున్న కొంత మందికి ఎస్ఐ పాపినాయుడు ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ఇచ్చారు.

గ్రావెల్ తరలింపుతో ఇక్కట్లు



రోడ్డుపై పేరుకుపోయిన బూడిద, మట్టి

ఎస్.రాయవరం : దార్లపూడి శివారు ఆర్అండ్‌రోడ్డు మట్టి బూడిద పేరుకుపోవడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రావెల్ తరలింపుదారులు ఆర్అండ్‌బీ రోడ్డు ఎక్కేటప్పుడు జాగ్రత్తలు పాటించక పోవడంతో ఈ సమస్య ఏర్పడింది. రోడ్డు పై పేరుకుపోయిన బూడిదతో ఏ వాహనం వెళ్లినా కిలోమీటరు మేర గాల్లో దుమ్ము లేచి వెనుక వాహన చోదకులు కళ్లలో పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన రెండు రోజులు ఈ సమస్య ఉంది. ఈ సమస్య వల్ల ద్విచక్ర వాహన చోదకులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డుపై సమస్యకు కారణమైన గ్రావెల్ రవాణాదారులపై చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.

సీతంరాజును గెలిపిద్దాం..



కె.వెంకటాపురంలో సీతంరాజుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే బాబూరావు

కోటవురట్ల : వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి విశాఖ అభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కోరారు. కె.వెంకటాపురంలో జెడ్పీ హైస్కూల్లో ఎమ్మెల్యే బాబూరావు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ యల్లపు కుమారరాజా, సర్పంచ్ పైల శివరామ్, పార్టీ నాయకులు బాలేపల్లి సత్యనారాయణ, పోతల సత్తిబాబు, ఎం.సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ టోర్నీ



పాములవాక టీమ్‌కు షీల్డ్ బహూకరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు

కోటవురట్ల : కైలాసపట్నంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ టోర్నీ గురువారంతో ముగిసింది. ఈ టోర్నీలో 10 టీమ్స్ హోరాహోరీగా తలపడగా క్రీడాభిమానులు ఉత్కంఠగా వీక్షించారు. తుది పోరులో పాములవాక, కైలాసపట్నం టీమ్స్ తలపడగా పాములవాక టీమ్ విజేతగా నిలిచింది. కైలాసపట్నం రన్నరప్‌గా మిగిలింది. మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు చేతుల మీదుగా విజేత టీమ్ పాములవాకకు రూ.10 వేలు నగదు, షీల్డ్, రన్నర్స్ కైలాసపట్నం టీమ్‌కు రూ.5 వేలు నగదు, షీల్డ్ బహూకరించారు. అతిథులు, కామెంటేటర్స్, ఎంపైర్స్‌కు నిర్వాహకుడు చామంతుల శ్రీనివాసరావు మెమొంటోలు అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామ దేవతల పండగలు, ఇటువంటి ఆటల పోటీలు ఐక్యతను చాటుతాయన్నారు. స్ఫూర్తివంతమైన వాతావరణం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పెన్నాడ నూకరత్నం, బి.అనిల్‌కుమార్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కిల్లాడ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ సాయి, మాజీ సర్పంచ్ సిద్ధాబత్తుల నాగేశ్వరరావు, ఎంపీటీసీ రాంబాబు పాల్గొన్నారు.

పైడితల్లమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన పూజల్లో ధర్మశ్రీ దంపతులు

రాంబిల్లి : మామిడివాడలో గురువారం పైడితల్లమ్మ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ దంపతులు శంకుస్థాపన పూజల్లో పాల్గొన్నారు. మామిడివాడ పరిసర గ్రామాల ప్రజలు పైడితల్లమ్మ అమ్మవారిని కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విశ్వసిస్తారు. ప్రస్తుతం వున్న ఆలయం పక్కనే నూతన ఆలయాన్ని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, రాంబిల్లి జెడ్పీటీసీ ధూళి నాగరాజు, మాజీ ఎంపీపీ పప్పల చలపతిరావు, వైఎస్సార్‌సీపీ నేతలు బొద్దపు ఎర్రయ్యదొర, నెట్టిం సత్యనారాయణ, కొటాపు వడ్డికాసులు,రాఘవేంద్ర, ఎస్.సన్యాసిరావు, సర్పంచ్ అప్పలనర్స, నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవతల జాతరలు



మావుళ్లమ్మకు శతమానాలు బహూకరిస్తున్న భక్తులు

మాకవరపాలెం: మండలంలోని రెండు గ్రామాల్లో గ్రామదేవతల జాతరలు ఘనంగా నిర్వహించారు. శెట్టిపాలెంలో బోడకొండమ్మతల్లి, బయ్యవరంలో మావుళ్లమ్మ అమ్మవారి జాతరలను గురువారం స్థానికులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి ఆలయాలకు చేరుకుని అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రికి కమిటీల ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ జాతరలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బంగారు శతమానాల బహూకరణ..

బయ్యవరం గ్రామానికి చెందిన లాలం సూర్యనారాయణ దంపతులు మావుళ్లమ్మ అమ్మవారి పండగ సందర్భంగా రూ.1.60 లక్షల విలువ చేసే బంగారు శతమానాలను బహూకరించారు. సర్పంచ్ లాలం కాశీవిశ్వనాథ్ పాల్గొన్నారు.

మరిడిమాంబకు ప్రత్యేక పూజలు

మాడుగుల రూరల్: కె.జె.పురం పాలగెడ్డ సమీపంలోని మరిడిమాంబ ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వేగి గాంధీ సారథ్యంలో సాయంత్రం భజనా కార్యక్రమం నిర్వహించారు. కాళ్ల వారి నూతి వద్ద ఎరుకుమాంబ, మహాలక్ష్మమ్మ ఆలయాల్లో పూజలు చేశారు.

పంచాయతీరాజ్ విభాగం అభివృద్ధికి కృషి

వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జి బోదెపు గోవింద్



డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడును కలిసిన గోవింద్ తదితరులు



మంత్రి అమర్‌నాథ్‌ను కలిసిన గోవింద్

యలమంచిలి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల పంచాయితీ రాజ్ విభాగం జోనల్ ఇన్‌చార్జిగా నూతనంగా ఎంపికైన బోదెపు గోవింద్ గురువారం జిల్లాకు చెందిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాష్ట్ర ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను ఆయన స్వగృహంలో కలసి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రతి జిల్లాలో పంచాయతీరాజ్ జోనల్ విభాగంలో సమస్యల పరిష్కారానికి తోడ్పడతానని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు అనుకూలంగా పనిచేసి, ప్రతి గ్రామ పట్టణ ప్రాంతాల ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో పనిచేసి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి గట్టి పునాది పడాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తానని అన్నారు.

నూకాంబికను దర్శించుకున్న ఎమ్మెల్యే



నూకాంబిక అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే కన్నబాబురాజు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని మార్టూరు గ్రామ దేవత అయిన నూకాంబిక అమ్మవారిని యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబురాజు) గురువారం దర్శించుకున్నారు. అమ్మవారి పండగ మారువారం పురస్కరించుకొని ఆలయాన్ని సందర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్‌బాబు, వైస్ ప్రెసిడెంట్ నారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనుబాబు, కార్యదర్శి కె.వి.రమణ, రామాలయం చైర్మన్ హరిబాబు పాల్గొన్నారు.

నాగయ్యపేట ఆశ్రమంలో అన్నదానం

దేవరాపల్లి: నాగయ్యపేటలోని సద్గురు చిన్మయి వెల్ఫేర్ ట్రస్టు ఆశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైవాడ గ్రామానికి చెందిన స్వర్గీయ గొలగాన అప్పారావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు రమణ ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు రమణను అభినందించారు.

‘ఆనంద్ సేవలకు గుర్తింపుగా సముచిత స్థానం’



ఆడారి ఆనంద్‌ను అభినందిస్తున్న డైరక్టర్ రామకృష్ణ

నక్కపల్లి : రాష్ట్ర ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కు నక్కపల్లికి చెందిన విశాఖ డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ అభినందనలు తెలిపారు. గురువారం ఆయన ఆడారి ఆనంద్‌ను కలిసారు. చైర్మన్‌గా నియమితులైనందుకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఇస్తున్నారన్నారు. ఇప్పటికే విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారన్నారు. డెయిరీ వైస్ చైర్మన్‌గా సంస్థను అభివృద్ధి బాటలో నడిపించి, పాడి రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న ఆనంద్‌కు సముచిత స్థానం కల్పించారన్నారు. చిన్న మధ్య తరహా పరిశ్రమల ద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారనే ఆశాభావాన్ని రామకృష్ణ వ్యక్తం చేశారు. ఆనంద్‌కు అభినందనలు తెలిపిన వారిలో మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, న్యాయంపూడి సర్పంచ్ రెడ్డి వరహాలు ఉన్నారు.

బోధనలో నాణ్యత పెరగాలి



పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో ప్రేమ్‌కుమార్

ఎస్.రాయవరం : పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఇచ్చిన ట్యాబులతో నేర్చుకునే విద్య ప్రయోజనకరంగా ఉండాలని యలమంచిలి డిప్యూటీ డీఈవో ప్రేమ్‌కుమార్ అన్నారు. దార్లపూడి ఉన్నత పాఠశాలలో గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి నోట్ బుక్స్, వర్క్ బుక్స్ కరెక్షన్ చెక్ చేశారు. వర్క్‌బుక్స్ రాయడంతో నాణ్యత పెరగాలన్నారు. నిత్యం విద్యార్థులు రాస్తున్న వర్క్ బుక్స్ ఉపాధ్యాయులు తనిఖీ చేసి సూచనలు ఇవ్వాలన్నారు. ల్యాబ్‌లైబ్రరీ, లైబ్రరీ బుక్స్ విద్యార్థులంతా వినియోగించుకునేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యతా ప్రమాణాలు తగ్గకుండా చూడాలన్నారు. 10వ తగరతి పరీక్షలకు వెళ్లబోయే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణతో ఉన్న సమయాన్ని సద్వినియోగపరుచుకునేలా చూడాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంఈవో మూర్తి ,ప్రధానోపాధ్యాయులు శాంతిప్రసూన పాల్గొన్నారు.

రహదారి భద్రతపై విద్యార్థుల ర్యాలీ



ఏఎస్‌పేటలో రహదారి భద్రతపై ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

కోటవురట్ల : మండలంలోని ఏఎస్ పేట హైస్కూలు విద్యార్థులు గురువారం రహదారి భద్రతపై ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, బైక్‌పై ఇద్దరికి మించి ప్రయాణించరాదని, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని నినాదాలు చేశారు. హెచ్ఎం వై.వి.రమణ, పీఈటీ నూకరాజు, వెలుగు ఏపీఎం ఎస్.శ్రీనివాసరావు, సీసీ శ్రీను, వీవోఏ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.